Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | గురువారం 13.06.2024

# DYNAMIC

## రాష్ట్రంలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్
### ఆ పదవుల కోసం క్యాడర్ క్యూ



పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఆలయాల కమిటీ ఛైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద కర్చీఫ్‌లు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియడంతో నామినేటెడ్ పదవులపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వరుసగా ఎన్నికల్లో శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఈ పదవుల కోసం కొన్నాళ్లుగా వేచిచూస్తున్నారు. రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల నుంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, ఆలయాల కమిటీ ఛైర్మన్ల పదవుల కోసం ముందస్తుగా నేతల వద్ద కర్చీఫ్‌లు వేసేస్తున్నారు. పదవుల కోసం ఎమ్మెల్యేలు, కీలక నేతల చుట్టూ చక్కర్లు కొడుతు, హామీలు తీసుకుంటున్నారు.

తెలంగాణవీణ, హైదరాబాద్

## ఆ నాడు అక్కడ నన్ను ఆయనే రక్షించాడు
# చంద్రబాబు నాయుడు

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

**రాష్ట్ర చరిత్రలో 93 శాతం స్ట్రైకింగ్ రేటు విజయం ఎప్పుడూ రాలేదని తెలిపారు.**



ఎన్నో ఎన్నికలు చూశామని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో మాత్రం ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు ఇవాళ తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో 93 శాతం స్ట్రైకింగ్ రేటు విజయం ఎప్పుడూ రాలేదని తెలిపారు. తన కుల దైవం వెంకన్న అని, ఏ సంకల్పం చేసినా ఆయనను తలుచుకుంటానని చెప్పారు.ఆ నాడు అలిపిరిలో వెంకటేశ్వర స్వామే తనను రక్షించాడని చంద్రబాబు నాయుడు తెలిపారు. 2003లో వెంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయం మొదలయిందని చెప్పారు. భారత్ అగ్రస్థానంలో ఉండాలని రోజూ ప్రార్థిస్తానని అన్నారు. ఆర్థిక అసమానతలు తొలగాలని చెప్పారు.టీటీడీతోనే ప్రక్షాళన మొదలు కావాలని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచాలని అన్నారు. వెంకటేశ్వర స్వామి ఆశీస్సుల వల్లే తాము ఎన్నికల్లో గెలిచామని చెప్పారు. తాను జైలులో ఉన్నప్పుడు తన కుటుంబ సభ్యులను మాత్రమే అనుమతించారని తెలిపారు.వ్యవస్థలో కూడా కుటుంబానికి అంతటి ప్రాధాన్యం ఉంటుందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఐదు సంవత్సరాలు జరిగిన నష్టం వల్ల రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి పోయిందని చెప్పారు. 2047లోగా తెలుగు జాతి ప్రపంచంలో నంబర్ 1గా ఉండాలన్నది తన విజన్ అని అన్నారు. ప్రస్తుతం అమరావతి, పోలవరం అంశాలను సరిచేయాల్సి ఉందని చెప్పారు.


## 'తెలంగాణ టెట్ ఫలితాల్లో బోల్తా కొట్టిన సర్కార్ టీచర్లు

తెలంగాణవీణ, హైదరాబాద్



టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2024) ఫలితాలు బుధవారం విడుదలైన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిజల్ట్స్ విడుదల చేశారు. మే 20 నుంచి జూన్ 2 వరకు జరిగిన ఈ పరీక్షలకు పేపర్–1కు 85,996 మంది, పేపర్–2కు 1,50,491మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో కొత్తగా ఉత్తీర్ణులైన వారికి డీఎస్సీ రాసే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం డీఎస్సీ ఆన్‌లైన్ అప్లికేషన్ గడువు కూడా పొడిగించింది

# బాబు 4.0



నేర్పు, ఓర్పు, ఊహించని ఎత్తుగడలతో అనుకున్నలక్ష్యాలన్నీ సాధిస్తారని.. ఆంధ్రుల అంచనాలు అందుకుంటారని, నమ్మకాలను నిలబెడతారని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎత్తుపల్లాలు..ఒడిదుడుకులు, గెలుపోటములు లేకపోతే మనిషి జీవితానికి అర్థం లేదు. ఇక రాజకీయ నేతల జీవన ప్రయాణంలో ఉత్థానపతనాలు సర్వసాధారణం. ఓ విజయం అసామాన్య వ్యక్తిగా పేరు తెస్తే... మరో పరాజయం నిలువునా కుదిపేస్తుంది. ఓ అపజయం అవమానభారం మిగిలిస్తే...మరో అసాధారణ గెలుపు అద్భుత అవకాశాలను అందిస్తుంది. లేచి పడడం, పడి లేవడం అసలైన నాయకుని సహజ లక్షణం. కానీ రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదని.. పదవి ఉంది అధికార దర్పం ప్రదర్శించడానికి కాదని... ప్రజలకు సేవ చేయడానికేనని గుర్తించడంలోనే అసలు గెలుపు సూత్రం దాగి ఉంది.ఆ సూత్రాన్ని మనసా వచా నమ్మి... అందివచ్చిన అవకాశంతో అద్భుతాలు సృష్టించి... అసాధారణ దురంధరుడిగా మారి.. మేరునగధీరుడిగా ఎదిగి.. సరికొత్త చరిత్ర సృష్టించి... తాను సృష్టించిన చరిత్రను తానే తిరగరాసిన ఒకే ఒక్కడు నారా చంద్రబాబు నాయుడు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 74ఏళ్ల చంద్రబాబు ముందు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం రూపంలో అనేక సవాళ్లున్నాయి. అయితే అపార అనుభవం, వినూత్న ఆలోచనా విధానం మేలుకలయికతో ఆ సవాళ్లను చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కోగలరన్నది ఆంధ్రుల అపారవిశ్వాసం.

## ఢిల్లీలో బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి,బండి సంజయ్





తెలంగాణవీణ,జాతీయం

దేశంలో బొగ్గు కొరత లేకుండా చూస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బీజేపీ తెలంగాణ ఎంపీ కిషన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని శాస్త్రి భవన్ బొగ్గు, గనుల శాఖ కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, బీజేపీ తెలంగాణ నేతలు పాల్గొన్నారు.కిషన్ రెడ్డికి బీజేపీ తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు అభినందనలు తెలిపారు. అంతకుముందు తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించారు కిషన్ రెడ్డి.మోదీ, దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా పనిచేస్తానని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. దేశంలో బొగ్గు కొరత లేకుండా చూస్తామని తెలిపారు. దేశంలో మోదీ ప్రభుత్వం విద్యుత్ కొరత లేకుండా చూస్తోందని అన్నారు. దేశంలో విద్యుత్ ఉత్పత్తి బొగ్గుద్వారానే ఎక్కువ జరుగుతుందని తెలిపారు.

### హోంశాఖ సహాయ మంత్రిగా సంజయ్ బాధ్యతలు.

మరోవైపు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బండి సంజయ్‌కు జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులు అందించారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండా బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు

## సెక్రటేరియట్ కే పరిమితమైన పరిపాలనను ప్రజల మధ్యకు తీసుకెళ్లా

తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలనేది తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో భారత్ నెంబర్ వన్ గా ఉంటే అందులో 30 శాతం మంది తెలుగు వాళ్లు ఉండాలనేది తన ఆకాంక్ష అని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో.. ఇలా అన్ని స్థాయుల్లో జీరో పావర్టీని సాధించినపుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం ప్రభుత్వం వల్ల, ప్రభుత్వ విధానాల వల్ల మాత్రమే సాధ్యమని చెప్పారు.ఉమ్మడి రాష్ట్రంలో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ఉన్న పరిస్థితులను తన పాలనలో మార్చేశానని చెప్పారు. అప్పట్లో సెక్రటేరియట్ కే పరిమితమైన పాలనను ప్రజల మధ్యకు తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ అభివృద్ధివైపు అడుగులు వేశామన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని, తాను తీసుకున్న నిర్ణయాలతో సిటీ అభివృద్ధి బాట పట్టిందని చెప్పారు. ఆ ఫలితాలను చూసి ప్రపంచంలో ఉన్న కంపెనీల అధినేతలు హైదరాబాద్ కు క్యూ కట్టారని చెప్పారు. వారిని తాను ఆహ్వానించలేదని, అభివృద్ధి ఫలాలను చూసి వారే వచ్చారని వివరించారు. దీనిని బట్టి మంచి జరిగితే ప్రపంచం గుర్తిస్తుందనే విషయం స్పష్టమైందన్నారు.సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో.. ఆ సంపదను పేదలకు చేరేలా చేయడమూ ముఖ్యమేనని చంద్రబాబు తెలిపారు. సమాజంలోని ఆర్థిక అసమానతలను తగ్గించాలని చెప్పారు. ఒకతనికి లక్ష కోట్లు.. మరొకతనికి రోజుకు వంద రూపాయలు వచ్చే పరిస్థితి ఉండకూడదని వివరించారు. ప్రజలంతా మెరుగైన జీవనప్రమాణంతో ఉండాలని, సరైన ప్రభుత్వ విధానాల వల్ల మాత్రమే ఇది సాధ్యమని చెప్పారు. భారత దేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని చంద్రబాబు చెప్పారు. అలాంటి కుటుంబ వ్యవస్థను, వారసత్వాన్ని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.తిరుమల వెంకన్న కీర్తిని ప్రపంచమంతటా చాటిచెప్పాలని అన్నారు. ఎందుకంటే ఇప్పుడు ప్రపంచం నలుమూలలా తెలుగువారు ఉన్నారని గుర్తుచేశారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడిని దర్శించుకోవాలని ప్రతీ హిందువు కల అని, ఎన్నిసార్లు వచ్చినా మరోసారి స్వామి దర్శనం చేసుకోవాలని భావిస్తారని చెప్పారు. అలాంటి తిరుమల క్షేత్రాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని ఆరోపించారు. తిరుమలకు వస్తే వైకుంఠానికి వచ్చిన అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఈ పవిత్ర స్థలంలో నారాయణ మంత్రం తప్ప మరేమీ వినిపించకూడదని చంద్రబాబు అన్నారు.గడిచిన ఐదేళ్లలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, తిరుమలను అధ్వానంగా మార్చేశారని మండిపడ్డారు. పెళ్లిళ్లు, పేరంటాలకు స్వామి వారిని ఊరూరా తిప్పారని, కొండపైకి నాన్ వెజ్ తీసుకొచ్చి అపవిత్రం చేశారని విమర్శించారు. ఈ రోజు నుంచే ఆంధ్రప్రదేశ్ లో ప్రజాపాలన మొదలైందని, తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ 4.0 పాలన ఎలా ఉండబోతోందనేది మీరే చూస్తారంటూ ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు.

## కువైట్ అగ్నిప్రమాదం.. గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన శరీరాలు

* బాధితులను గుర్తించేందుకు డీఎన్ఏ పరీక్ష నిర్వహించనున్న వైద్యులు
* ఎయిర్ ఫోర్స్ విమానంలో మృతదేహాలను భారత్ కు తీసుకురానున్న ప్రభుత్వం
* ప్రధాని ఆదేశాలతో కువైట్ వెళ్లిన విదేశాంగ శాఖ సహాయమంత్రి

## ఎమ్మెల్సీలుగా తీన్మార్ మల్లన్న

తెలంగాణవీణ, హైదరాబాద్



తెలంగాణ శాసనమండలిలో ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా, ఇటీవల జరిగిన వరంగల్– ఖమ్మం– నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం సాధించిన సంగతి తెలిసిందే.మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్ కుమార్ రెడ్డి కూడా ప్రమాణ స్వీకారం చేశారు. నవీన్ కుమార్ తో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ చేయించారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్.. ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, అజేయుడు.. ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామి రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.